

ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు **2 లో..**


నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | బుధవారం | 23 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 51 | పేజీలు : 8 | వెల : 4/-


# రేవంత్ మార్క్ పొలి ట్రిక్స్

- సమిష్టి నేతగా పేరుగాంచే చర్యలు
- ఇటు బాబు శిష్యుడన్న ప్రచారానికి చెక్
- ఆచితూచి అడుగలేస్తున్న రేవంత్
- బీఆర్ఎస్ సెంటిమెంటు అస్త్రానికి ఆదిలోనే చెక్

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

సీఎంగా మంచిమార్కులు సాధించాలంటే సొంతపార్టీపైనే కాదు విపక్షంపైనా పైచెయ్యి సాధించాలి. విపక్షంపై ఎదురుదాడితో పై చెయ్యి సాధించవచ్చు. కానీ సొంత పార్టీపై అది సాధ్యం కాదు. అందులోనూ మహాసముద్రంగా పేరు గాంచిన కాంగ్రెస్ లో అంటే మరింత కష్టం. కానీ రాజకీయాలలో దూసుకెళ్లే స్వభావమున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం పీఠం అధిరోహించిన నాటి నుంచి తనదైన పాలిట్రిక్స్ ప్రదర్శిస్తున్నారు. దీంతో సొంత పార్టీలో అందరివాడిగా పేరుగాంచుతూ విపక్ష బీఆర్ఎస్ కు చెక్ పెడుతున్నారు. టీఆర్ఎస్ కాస్త బీఆర్ఎస్ గా మారక చవి చూసిన గులాబీ పార్టీ మళ్లీ ప్రాంతీయ సెంటిమెంటు అస్త్రాన్ని అందుకోవాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని ప్రతిసారి టార్గెట్ చేస్తోంది. వీటికి కూడా రేవంత్ రెడ్డి తనదైన శైలీలో చెక్ పెడుతున్నారు. దీనికి అనేక రూపాల్లో తన చర్యల ద్వారా ఆయన సంకేతం పంపుతున్నారు. ఇదిలావుంటే

మిగతా 2లో..





## రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించవచ్చా?

- బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు విధింపు
- సుప్రీం ధర్మాసనం విచారణ.. కేంద్రానికి నోటీసులు

3 లో..

శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువు లోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.



## కాంగ్రెస్‌కు పన్ను పోటు

3 లో..

- ఐటి మినహాయింపులో చుక్కెదురు
- 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం

పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది.



## విమానానికి అగ్నిప్రమాదం

2 లో..

- ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు
- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో ఢిల్లీలో విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి.

## బీసీల రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

- ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయ పోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

3 లో..



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేష న్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల

మిగతా 2వ పేజీలో..

## ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన

మిగతా 2వ పేజీలో..



### రాష్ట్రపతి ముర్ముతో హరివంశ్ భేటీ

## బిజెపి బిసిలకు వ్యతిరేకం

- అందుకే రిజర్వేషన్లపై విముఖత
- అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్

మిగతా 2వ పేజీలో..

## వాట్సాప్ ఎమోజీపై ఆగ్రహం

వ్యక్తి దారుణ హత్య

**సూర్యాపేట- నేటి ప్రభాత సూర్య :**



జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. వాట్సాప్‌లో ఎమోజీ పెట్టినందుకు వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వచ్చే నెల ఆగస్టు 3న జిల్లాలో పద్మశాలి కుల సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో శ్రీరాముల రాములు, ఎలగందుల సుదర్శన్ మధ్య పోటీ జరుగనుంది. ఈ ఎన్నికల నేపధ్యంలోనే గత అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా శ్రీరాముల రాములు వాట్సాప్‌లో పోస్టులు పెట్టారు. అయితే, అప్పం

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
- పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్య పెట్టిందని, ప్రతిపక్షంలో

మిగతా 2వ పేజీలో..

## హోంగార్డులకు జీతాలు చెల్లించండి

ప్రభుత్వానికి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు.. మాటల్లో ఫేకుడు, ఢిల్లీకి వెళ్లి జోకుడు ఇదేనా సిఎం రేవంత్ రెడ్డికి తెలిసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు విమర్శించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటుని మండిపడ్డారు. హోంగార్డులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినాలని సూచించారు.



భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పని చేస్తున్నవారికి జీతాలు రాలేదని చెప్పారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు చేతిలో

మిగతా 2వ పేజీలో..

## ప్రతీ ఒక్కటి పేదలకు చేరాలి

- ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య

మిగతా 3వ పేజీలో..



## బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల

మిగతా 2వ పేజీలో..

# ఉచిత బస్సు ప్రయాణంలో రికార్డు

**200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు జారీ చేశారు. రేపటితో అంటే జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశ ప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

# హోంగార్డులకు జీతాలు చెల్లించండి

మొదటిపేజీ తరువాయి..

చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చెయ్యాల్సిన దుస్థితి నెలకొందని, ఇఎం ఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధి కారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగు తున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపించారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వీరికి ఏం సమాధానం చెబుతారు..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్భర పరిస్థితులా..? అని అడిగారు. వెంటనే హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

మొదటిపేజీ తరువాయి..

బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# వాట్సాప్ ఎమోజీపై ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

శ్రీనివాస్‌కు మద్దతుగా మానుపూరి కృపాకర్ అనే వ్యక్తి ఎమోజీతో ఆ పోస్టుకు రిప్లై ఇచ్చారు. దీంతో మానుపూరి కృపాకర్‌పై శ్రీరాముల రాములు వర్గం దాడి చేసింది. ఈ దాడిలో మానుపూరి కృపాకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. మానుపూరి కృపాకర్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వర్గాల మధ్య ఏలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు హై అలర్ట్ అయ్యారు.

# మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

- ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు
- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు




**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఇటీవల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి సాయంత్రం 6గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ప్యాసింజర్లు కిందకు దిగారు. విమాన సిబ్బంది కూడా బయటకువచ్చారు. అందరూ అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో విమానంలో మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూ రిటీ, భద్రతాధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# రామచంద్రరావువి అపరిపక్వ ప్రకటనలు

- బీసీలపై బిజెపి నిజమైన వైఖరి బయటపడింది
- బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు



**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య:** బీసీల విషయంలో బిజెపి ద్వంద్వ ద్వంద్వ వైఖరికి పాల్పడుతుందని, బీసీల పట్ల కపట ప్రేమ నటిస్తూ బీసీలకు అన్యాయం చేస్తుందని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో బిజెపి కాంగ్రెస్లు రెండు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని చిరంజీవిలు విమర్శించారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీల లిస్టులో, కేంద్రంలోని ఓబీసీల జాబితాలో కూడా ముస్లింలు ఉన్నారు కదా! ఈ అంశంపై బీజేపీ ఎందుకు మాట్లాడదని ఆయన ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్‌చందర్రావు ఢిల్లీలో చేసిన ప్రకటనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని గత కొద్ది నెలల నుంచి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.బీసీల ఓట్లతో గద్దెనెక్కి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతుందని ఇక ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఒకవేళ బీసీల 42%రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం సాధ్యం కాదు అని అను కున్నప్పుడు అసెంబ్లీలో బిజెపి శాసనసభ్యులు బిల్‌కు ఎందుకు మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు ఎందుకు యూ టర్న్ తీసుకుంటున్నారు. ఎందుకు బీసీల పట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. జాతీయ బిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు న్యాయపరమైన అంశాలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఎన్నోసార్లు చెప్పామని అయిన పట్టించుకోలేదని విమ ర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకి న్యాయపరమైన అవగాహన లేదు, రాజ్యాంగ నిపుణులు కాదు పూర్తి అజ్ఞానంతో వ్యాఖ్యలు చేశారు అని అన్నారు. తమిళ నాడులో 4 సార్లు అఖిలపక్ష సమావేశం, 3 సార్లు తీర్మానం చేసి రాజ్యసభ లోకసభ లో ఏకగ్రీవంగా ఆమోదం చేసి బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చించడం జరిగిందని ఆయన వివరించారు. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన లెక్కలు బహిరంగపరచకపోవడాన్ని సమాజాన్ని తప్పుదారి పట్టించినట్లేనని ఆయన అన్నారు. బి.ఆర్.ఎస్ వెలమలు, కాంగ్రెస్ రెడ్లు, బిజెపి బ్రాహ్మణులు బీసీలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నా రని ఆయన ధ్వజమెత్తారు. బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు అపరిపక్వ ప్రకటనలు చేస్తున్నారని దమ్ముంటే బీసీ మేధా వులు నాయకులతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కె.వి గౌడ్, చెన్నా శ్రీకాంత్, కిరణ్ కుమార్ గౌడ, శివ ముదిరాజ్, షామీర్పేట రాజేష్, దుర్గయ్య గౌడ్, ఎర్ర మాధ వెంకన్న, ఆయిలి వెంకన్న గౌడ్, అవ్వారు వేణు, బైరు శేఖర్, కొండల్ గౌడ్, కోలా జనార్ధన్, లింగేష్ యాదవ్, నగరగంటి శ్రీనివాస్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

మొదటిపేజీ తరువాయి..

బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# ధన్‌ఖడ్ రాజీనామా ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధానమంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీ కాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# బిజెపి బిసిలకు వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి..

డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలం గాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమో దం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

# రేవంత్ మార్క్ పాలిట్రిక్స్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న వారు తాను కాకుండా తన సహచర మంత్రివర్గ సభ్యుల్ని హైలెట్ చేసే కార్యక్రమానికి పెద్దగా ఇష్టపడరు. ఈ అంశంలో మాత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భిన్నమైన పంథాను అనుసరిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి తీరు చూస్తే కార్యక్రమం ఏదైనా కానీ తనను తాను ఎక్కువ ఫోకస్ అయ్యేలా చేసుకునే కన్నా ప్రభుత్వంలో కీలకమైన కొందరు మంత్రులకు ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న ఘటనలు మనకు కనిపిస్తున్నాయి.ఈ లెక్కన చూసుకొంటే ప్రతి విషయంలోనూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారు. అది అవార్డుల కార్యక్రమం కావొచ్చు. మరొకటి కావొచ్చు. ఆయనతో కలిసి పాల్గొనే కార్యక్రమం ఏదైనా సరే తానే చొరవ తీసుకొని భట్టికి అధిక ప్రాధాన్యం దక్కేలా చేస్తున్నారు. ఈ తీరును చూసిన వారంతా విస్మయానికి గురవుతున్నారు. ఈ ఘటనలతో రేవంత్ రెడ్డిని దగ్గరుండి చూసిన వారికి మాత్రం మైండ్ బ్లాక్ అవుతోందటా. అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ విపరీతమైన పరిణితిని సాధించారని కొందరంటే, మరికొందరు మాత్రం కాంగ్రెస్ కల్చర్‌ను బాగా అవపోసన పట్టినట్లుగా వ్యాఖ్యానిస్తారు. ఢిల్లీ వేదికగా రెండు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ జరగటం, వివిధ ప్రాజెక్టుల అంశంపై కలిసి కూర్చొని మాట్లాడటం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తనతో పాటు డిప్యూటీ సీఎం మొదలు పలువురు మంత్రుల్ని తన వెంట భేటీకి తీసుకెళ్లారు. కానీ సీఎం చంద్రబాబు మాత్రం తమ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను వెంట బెట్టుకొని రాలేదు. ఈ తేడాతో సీఎం అందర్నీ కలుపుకొని పోతున్నారన్న సంకేతాలు పార్టీలో బలంగా పంపుతున్నారు. మరోవైపు ఏపీ సీఎంగా ప్రస్తుతం చంద్రబాబు ఉన్నారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఏదైనా రాష్ట్ర సమస్య విషయంలో ఒక్కరే చంద్రబాబుతో కలిస్తే గురువుతో కలసి తెలంగాణకు అన్యాయం చేశారన్న ప్రచారం బీఆర్ఎస్ చేస్తుంది. అలా కాకుండా చంద్రబాబుతో భేటీ సమయంలో తనతోపాటు భట్టి విక్రమార్కతోపాటు ఇతర మంత్రులను తీసుకెళ్లడం ద్వారా తానేమి చంద్రబాబుతో కాంప్రమైజ్ కాలేదన్న బలమైన సంకేతాలిస్తూ బీఆర్ఎస్ దుష్ప్రచారానికి చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ తెలంగాణ సెంటిమెంటు అస్త్రానికి ఆదిలోనే చెక్ పెడుతున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఇదిలావుంటే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తర్వాత ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేత ఇప్పించి రేవంత్ రెడ్డి వారి మధ్యలో ఉండటం చేశారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో ఇద్దరు ముఖ్యమంత్రులు హైలెట్ అవుతారు. వారిచుట్టూనే వ్యవహారం నడుస్తుంటుంది. అందుకు భిన్నంగా డిప్యూటీ సీఎం భట్టిని హైలెట్ చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నాలు అందరికి కొట్టొచ్చినట్లుగా కనిపించటం చూస్తే రేవంత్ రెడ్డి పాలిట్రిక్స్ బాగానే పనిచేస్తోందని, ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటిపేజీ తరువాయి..

కూడా అదే ఒర వడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గం తలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేక పోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామ న్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూసమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం.ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు పన్ను పోటు


- ఐటి మినహాయింపులో చుక్కెదురు
- 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయ పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ- అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి


**బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# ఈడీ విచారణకు సమయం కావాలి


**నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

# విషాదం నింపిన బోనాల పండగ

**ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి**



**హైదరాబాద్ :** హైదరాబాద్ లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్ , బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించవచ్చా?

- బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు విధింపు
- సుప్రీం ధర్మాసనం విచారణ.. కేంద్రానికి నోటీసులు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగం లోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొన్ని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని సుప్రీం కోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.



# రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటీ చైర్మన్ హరివంశ్ భేటీ

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ



చైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో చైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. ప్రక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు. ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.

# స్వచ్ఛ మున్సిపాలిటీగా తుర్కయంజాల్





**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ అమరేందర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన 100రోజుల ప్రణాళికలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో స్వచ్ఛత పై అవగాహన, పారిశుద్ధ్యంతో పాటు, స్వచ్ఛత ఆరోగ్యం పై దృష్టి సారించామన్నారు. తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. భువన్ సర్వేలో భాగంగా మిక్స్‌డ్, కమర్షియల్ భవనాలను గుర్తించి ఆస్తిపన్ను మదింపు చేపడుతున్నామన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆటోల్లోనే చెత్తను వేయాలని సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, జరిమానా బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్, శానిటరీ ఇన్ స్పెక్టర్ వనిత, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ సురేష్, వార్డు ఆఫీసర్ బాలరాజు,బిల్ కలెక్టర్లు ఎల్లయ్య, మంజుల, జవాన్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను కాపాడండి!

- సర్వే నంబర్ 488పై కబ్జాదారుల కన్ను
- ఆందోళనకు దిగిన కోహెడ గ్రామస్తులు

**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:** తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములు అన్యాక్రాంతమవుతుండడంపై తుర్కయాంజాల్ పరిధి కోహెడ్‌కు చెందిన కొందరు ఆందోళనకు దిగారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పత్రాలతో తమ భూములు కాజేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలోని సర్వేనెంబర్ 488లో స్థానికులు సాగు చేసుకుంటున్నారు. అయితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ కాగితాలు సృష్టించి వారి భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. మంగళవారం సర్వే నెంబర్ 488లోని భూమి పట్టాదారులు ఆందోళన చేపట్టారు. శీలం తులసయ్య పేరుపై గల 2.1 ఎకరాల్లో 1.14 ఎకరాల భూమిని గతంలో ఆ కుటుంబీకులు అమ్ముకున్నారు. మిగతా 27గుంటల భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దీనికి నకిలీ పత్రాలు సృష్టించి దాసర్లపల్లి దర్శన్‌రెడ్డి అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. చదువురాని తమ పెద్దల నుంచి తెల్లకాగితంపై సంతకాలు తీసుకొని భూమిని ఓ రియల్ ఎస్టేట్ సంస్థపైకి మార్చారని ఆరోపించారు. తాము కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో దగ్గర ఫిర్యాదులు చేస్తే, దిగివచ్చి సెటిల్‌మెంట్లకు వచ్చారని గుర్తు చేశారు. కాగా, కొన్నాళ్లుగా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమిపై మేం కబ్జాకు వెళ్తే పోలీసులతో కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. దర్శన్‌రెడ్డి, సదరు రియల్ ఎస్టేట్ సంస్థ ఇచ్చిన హామీ మేరకు మా భూములు మాకు ఇప్పించాల్సిందేనని వారు పట్టుబట్టారు. ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేశామని, అవసరమైతే జాతీయ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శీలం తులసయ్య, శీలం జంగయ్య, శీలం యాదయ్య, శీలం నర్సింహ, శీలం రంగయ్య, శీలం యాదగిరి, శీలం అంగద్‌కుమార్, సాకలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# ప్రతీ ఒక్కటి పేదలకు చేరాలి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతీ ఒక్కటి పేదలకు చేరాలి

... పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించడమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు.

కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది.

అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉపరాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.

కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి.


అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి.. అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్య మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసే అవకాశముందని ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అత్యవసరమైతే తప్ప.. అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ నగర పాలక సంస్థ, డీఆర్ఎఫ్ అందించే సమాచారాన్ని తెలుసుకుని.. వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలో సైతం ఇటీవల పలు రోజులపాటు వరుసగా వర్షాలు కురిసిన విషయం విదితమే. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. అలాగే ఉన్నతాధికారులకు సైతం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో.. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు జులై 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ విభాగం వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైతం భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ వర్షాలు.. సోమ, మంగళవారాలే కాకుండా.. మరో రెండు రోజులు వరకు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది.

# ధన్‌ఖడ్ రాజీనామా వెనుక!

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు.




### పూర్తికాలం పదవిలో కొనసాగుతానని అంతలోనే..



ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాతో దేశ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి రాజీనామా చేయడంతో ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. జులై 10న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. 'నేను ఆగస్టు 2027లో సరైన సమయంలో దైవ నిర్ణయానికి లోబడి పదవీ విరమణ చేస్తాను' అని స్పష్టం చేశారు. ఆయన 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే, పది రోజుల క్రితం పూర్తి కాలం ఈ పదవిలో కొనసాగుతానని చెప్పిన ఆయన.. ఇప్పుడు అనూహ్యంగా రాజీనామా చేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు.

## ధన్‌ఖడ్ రాజీనామాకు లోతైన కారణాలు

### కాంగ్రెస్‌సీనియర్ నేత జైరామ్ రమేశ్ అనుమానం



**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

## ధన్‌ఖడ్ స్థానంలో ఎవరన్న చర్చ

- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి
- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు.



నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్

**విజయవాడ :** తన లలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా.మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాముఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి - సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణగారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాలగోపాలాన్ని మైమరపించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు. ఆయనకునివాళిగా తెలుగువారు గుర్తుంచుకునేందుకే ఈ ప్రయత్నం.




# ఘనంగా ఖర్గే 84వ జన్మదిన వేడుకలు

## మందమర్రి బస్టాండ్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో



**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య. జులై 22:**
మందమర్రి పట్టణ బస్టాండ్ ప్రాంతంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (%ూ×జజ%) అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారి 84వ జన్మదినాన్ని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మందమర్రి మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాయా తిరుపతి నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు. ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని, ఆయన సేవలు పార్టీకి దిక్సూచి వంటివని నాయకులు అభిప్రాయపడ్డారు. ఖర్గేను గొప్ప ప్రజానాయకుడిగా కొనియాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్, పేదలకు మితమైన సాయాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాదరపు శేఖర్, ధనుక్ రాజేష్, సుంకరి వంశీ, పెద్ది అక్షయ్, రెడ్డి ఆకాష్, గుండం సాయి తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఇంటర్ లాకింగ్ పనుల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు



termination/rescheduled/regulated as detailed below:

Cancellations:

| S.No. | Train No. | From-To | Journey Commencing on |
|---|---|---|---|
| 1 | 67771 | Sirpur Town - Karimnagar | 25.07.2025 to 27.07.2025 |
| 2 | 67772 | Karimnagar - Sirpur Town | 25.07.2025 to 27.07.2025 |
| 3 | 17003 | Kazipet - Sirpur Town | 25.07.2025 to 27.07.2025 |
| 4 | 17004 | Balharshah - Kazipet | 25.07.2025 to 27.07.2025 |
| 5 | 17035 | Kazipet - Balharshah | 24.07.2025 to 26.07.2025 |
| 6 | 17036 | Balharshah - Kazipet | 25.07.2025 to 27.07.2025 |
| 7 | 12757 | Secunderabad - Sirpur Kaghaznagar | 25.07.2025 to 27.07.2025 |
| 8 | 12758 | Sirpur Kaghaznagar - Secunderabad | 25.07.2025 to 27.07.2025 |

Short Termination:

| S.No. | Train No. | From-To | Journey Commencing on | Will be Short Terminated at |
|---|---|---|---|---|
| 1 | 17011 | Hyderabad - Sirpur Kaghaznagar | 25.07.2025 to 27.07.2025 | Kazipet |
| 2 | 17012 | Sirpur Kaghaznagar - Bidar | 25.07.2025 to 27.07.2025 | Kazipet |
| 3 | 17033 | Bhadrachalam Road - Balharshah | 25.07.2025 to 27.07.2025 | Kazipet |
| 4 | 17034 | Sirpur Town - Bhadrachalam Road | 25.07.2025 to 27.07.2025 | Kazipet |
| 5 | 17233 | Secunderabad - Sirpur Kaghaznagar | 24.07.2025 to 26.07.2025 | Kazipet |
| 6 | 17234 | Sirpur Kaghaznagar - Secunderabad | 25.07.2025 to 27.07.2025 | Kazipet |

**పెద్దపల్లి, జూలై 22 (నేటి ప్రభాత సూర్య):**
పెద్దపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఇంటర్‌లాకింగ్ పనులు చేపట్టనుండటంతో, ఈ నెల 25 నుంచి 27 తేదీ వరకు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే (%ూజ=%) ప్రకటించింది. ఈ విషయాన్ని రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు.

రద్దు చేసిన రైళ్లు వివరాలు ఇవే:
సిర్పూర్ టౌన్ %–% కరీంనగర్
కరీంనగర్ %–% సిర్పూర్ టౌన్
కాజీపేట %–% సిర్పూర్ టౌన్
బల్లార్షా %–% కాజీపేట
కాజీపేట %–% బల్లార్షా
సికింద్రాబాద్ %–% సిర్పూర్ కాగజ్‌నగర్
ప్రయాణికులు రైళ్ల రద్దు విషయాన్ని గమనించి ప్రయాణ ప్రణాళికలను ముందుగానే సర్దుబాటు చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

# విష్ణు సహస్రనామ పారాయణంతో భక్తిమయంగా ఏకాదశి ఉత్సవం



**చెన్నూర్, జూలై 22 (ప్రభాతా సూర్య):**
పట్టణంలోని జగన్నాథ స్వామి ఆలయం, రాధా కృష్ణ దేవాలయాల్లో ఆషాఢ బహుల ఏకాదశి సందర్భంగా మంగళవారం భక్తిపూర్వకంగా సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోవింద నామాలను కీర్తించారు. ఈ పావన కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తిరసమయమైన వాతావరణాన్ని సృష్టించారు. విష్ణు నామ స్మరణతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా మారింది. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేశారు. భక్తులు అలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

# పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు

**నేటి ప్రభాతా సూర్య, జూలై 22 మందమర్రి**



మందమర్రి ఏరియా సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం సింగరేణి ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించే కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వర్తించారు. శ్రీరాంపూర్ మరియు మందమర్రి ఏరియాలకు కలిపి మొత్తం 100 క్వార్టర్లు కేటాయించగా, 275 మంది ఉద్యోగులు దరఖాస్తు చేశారు. ఈ కౌన్సిలింగ్‌ను సీనియార్టీ ప్రాతిపదికన నిష్పాక్షికంగా నిర్వహించినట్లు పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ తెలిపారు. ఇందులో భాగంగా శ్రీరాంపూర్, మందమర్రి ప్రాంతాలకు చెందిన 26 మంది ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్లు కేటాయించామని ఆయన పేర్కొన్నారు.

# జేరిపోతుల సతీష్ జ్ఞాపకార్థం

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదానం



**మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి జూలై 22 (నేటి ప్రభాతా సూర్య):**
వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం "జేరిపోతుల సతీష్ జ్ఞాపకార్థం"గా సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, డయాలసిస్ రోగులకు మరియు అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి దంపతులు దాతలుగా సహకరించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులు, గర్భిణీలు, సిబ్బంది ఈ సేవను పొందుతూ తృప్తి వ్యక్తం చేశారు. అన్నదానం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, ట్రస్ట్ సేవలను అభినందించారు. డాక్టర్ శంకర్ – రాజేశ్వరి మాట్లాడుతూ "ఆకలితో ఉన్నవారిని అతిథిగా ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం" అనే సందేశంతో ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని తెలిపారు. "సేవే లక్ష్యం, సేవే మార్గం మానవ సేవే మాధవ సేవ", అంటూ సేవాభావాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, బోనగిరి రజిత తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలనుకునే వారు ట్రస్ట్ మేనేజర్‌ను 8106550532 లేదా వ్యవస్థాపకులను 9959269975, 9949041595 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# 23 విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

## : ఏఐఎఫ్డీఎస్ పిలుపు






**బెల్లంపల్లి, జూలై 22 (ప్రభాత సూర్య ప్రతినిధి):**
రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో జరిగిన ఏఐఎఫ్డీఎస్ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. అలాగే ప్రయివేటు విద్యాసంస్థలు ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నాయి. వీటన్నిటిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.
అయన వివరించిన డిమాండ్లు:
ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డి ఈ ఓ పోస్టులను భర్తీ చేయాలి. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలి. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలి. విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలి. ఎంఈపి 2020 అమలును ఆపి, అసెంబ్లీలో తీర్మానం చేయాలి. గురుకులాల్లో నాణ్యమైన విద్య, భోజనం అందించాలి. కార్పొరేట్ విద్యా సంస్థల కాస్మోటిక్ ఛార్జీల పెంపును అరికట్టాలి. వాణిజ్యకరంగా మారుతున్న కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు ఈ బంద్‌ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శేఖర్, నరేష్, శ్రావణ్, శివ, ఆకాష్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుపేర్ల బాధితులకు న్యాయం చేస్తాం

## ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**మందమర్రి, జూలై 20 (ప్రభాత సూర్య):**
సింగరేణి సంస్థలో మారుపేర్ల మార్పు వల్ల నష్టపోయిన కార్మికులకు న్యాయం జరగేలా చూస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హామీ ఇచ్చారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సమస్యను ఇప్పటికే సంస్థ యాజమాన్యం మరియు ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మొత్తం 76 మంది బాధితుల వివరాలు అధికారికంగా ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు. ఈ అంశంపై తుది నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ సంఘం అండగా నిలవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇతర సంఘ నాయకులు, బాధితులు కూడా పాల్గొన్నారు. కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందన్నారు.

# రామకృష్ణాపూర్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

## సేవల పట్ల చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజు లోపలికి



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య.రామకృష్ణాపూర్, జూలై 22:**
సింగరేణి సంస్థ రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సేవలపై పూర్తి స్థాయిలో సమీక్ష చేపట్టిన ఆయన, పలు కీలక వార్డులను పరిశీలించారు.
వెంటనే అత్యవసర విభాగం సెంట్రల్ ఫార్మసీ, వంటశాలలను సందర్శించి అక్కడి నిర్వహణ, ఔషధ నిల్వలపై పరిశీలన జరిపారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై సమాచారం తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సిబ్బందికి కీలక సూచనలు చేశారు.
"ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో మర్యాదగా ప్రవర్తించాలి. క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలి," అని చెప్పారు. వైద్య సేవల్లో నాణ్యతను పెంపొందించేందుకు ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో శుభ్రత, సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైతే మరిన్ని మెరుగైన సదుపాయాల కోసం మేనేజ్‌మెంట్‌ను కోరతానని చెప్పారు. తనిఖీ సమయంలో వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.
సంక్షిప్తంగా:ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ
వార్డుల పరిశీలన, రోగులతో మాట్లాడటం సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు క్రమశిక్షణ, మర్యాదా ప్రవర్తనపై అధికంగా నొక్కి చెప్పారు.

# క్రీడాకారులకు వెంటనే క్రీడా దుస్తులు, కిట్లు ఇవ్వాలి



## ఐ ఎన్ టి యు సి నాయకుల డిమాండ్

**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య.జూలై 22:**
మందమర్రి ఏరియాలోని క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేస్తూ, ఐ ఎన్ టి యు సి. ప్రాతినిధ్య సంఘం నాయకులు ఏరియా ఇన్చార్జ్ జీఎం విజయేంద్ర ప్రసాద్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. రెండు సంవత్సరాలుగా క్రీడా దుస్తులు మరియు కిట్లు సరఫరా చేయకపోవడం వల్ల క్రీడాకారుల నైపుణ్యాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు భూమయ్య, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య మాట్లాడుతూ, "సింగరేణి పేరును క్రీడా రంగంలో వెలుగొందించేందుకు ఆటగాళ్లకు మద్దతు అవసరం. తగిన దుస్తులు, కిట్లు అందితే వారు మెరుగైన ప్రతిభ చూపగలుగుతారు" అని పేర్కొన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని, క్రీడాకారుల హక్కుల కోసం మద్దతు తెలిపింది. అధికారులు ఈ విషయాన్ని సానుకూలంగా తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి నాయకులు కోరారు.

# తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే వినోద్



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య జులై 22:**
బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ వినోద్ కుమార్ మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ౹ "తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని మనసారా వేడుకున్నాను," అని తెలిపారు.

# 'దేశ ఐక్యత, స్వాతంత్ర్యం, గర్వానికి చిహ్నం'



**మంచిర్యాల జిల్లా.,నేటి ప్రభాతా సూర్య జూలై 22:**
చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ, "మన త్రివర్ణ పతాకం దేశ ఐక్యత, స్వాతంత్ర్యం, గర్వానికి ప్రతీకగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. జాతీయ పతాకానికి గౌరవం ఇచ్చే విధంగా ప్రతి పౌరుడు ముందుండాలని, తరంతరాలకుదాని చరిత్రను గుర్తు చేయాల్సిన బాధ్యత మనదేనని ఆయన అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెం పొందించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జాతీయ పతాకాలను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# తిర్యానిలో పర్యటించిన ఎమ్మెల్యే కోవా లక్ష్మి



**కొమురం భీమ్ జిల్లా నేటి ప్రభాతా సూర్య. జులై 22:**
ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలో మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పర్యటించారు. ఇటీవల మరణించిన కన్నెపల్లి, సుంగపూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌ల కుటుంబాలను ఆమె పరామర్శించి, తమ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయనగరం–గోయిగం రహదారి పనులను పరిశీలించారు. రోడ్డు పరిస్థితిని సమీక్షించిన ఆమె, తాత్కాలికంగా 라도 రహదారి పనులను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని గుర్తించి, ఆ పనులను త్వరితగతిన ప్రారంభించాలంటూ పార్టీ మండల అధ్యక్షుడు జగదీష్‌కు సూచనలు చేశారు. ప్రజల నూతన అభ్యర్థనలను పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - పాన్నారం గ్రామంలో డ్రై డే



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య మందమర్రి జూలై 22:**
వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని పాన్నారం గ్రామపంచాయతీ కార్యదర్శి హరీశ్ తెలిపారు. మంగళవారం గ్రామంలో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లోని కాలువలు, మురుగునీటి మార్గాలు, చెత్త సేకరణ ప్రాంతాలు పరిశుభ్రపరిచారు. హరీశ్ మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో వ్యాధులు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘం గౌరవ అధ్యక్షుడు లింగయ్య, గ్రామ మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమానికి సానుకూల స్పందన తెలియజేసారు.

## స్థానిక ఎన్నికల్లో వికలాంగులు పోటీ

**-యాచారం జడ్పిటిసి అభ్యర్థిగా దేరంగుల ఈశ్వర్**

**-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటన**




**యాచారం నేటి ప్రభాత సూర్య( జులై 22):**
రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికల లో వికలాంగులు పోటీచేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రకటించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ మండలంలో వికలాంగుల ఆత్మీయ సభలో ఆయన మాట్లాడారు. యాచారం జెడ్పిటిసి అభ్యర్థిగా వికలాంగుల మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్ ను ప్రకటించారు. వికలాంగులు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో వికలాంగుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. మందకృష్ణ మాదిగ కు దేరంగుల ఈశ్వర్ జెడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మొండి గౌరెల్లిలో బెల్టు షాపుల అమ్మకాల జోరు

**- 8 బీర్లు, 15 మందు బాటిల్ స్వాధీనం**

**- మత్తుకు చిత్తు కావొద్దు**

**- యువకులకు హెచ్చరిక చేసిన యాచారం పోలీసులు**



**యాచారం నేటి ప్రభాత సూర్య (జులై 22):**
మండల పరిధిలో మొండి గౌరెల్లి లో బెల్ట్ షాపులు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి సమయంలో బడే కుమార్ కిరాణా షాపులో యాచారం పోలీసులు సోదా చేయగా 8 బీర్లు, 15 మందు బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ గ్రామంలో యువకులు మందుకు బానిస కావద్దని యాచారం పోలీసులు అవగాహన కల్పించారు. కిరాణా షాపుల్లో ప్రజలకు ఉపయోగపడే సరుకులు అమ్మాలని తెలిపారు. కానీ చట్టానికి విరుద్ధంగా కిరాణా షాపు ముసుగులో బెల్ట్ షాపులు అడ్డం పెట్టుకుని వ్యాపారం కొనసాగి స్తున్న వారిని చట్టపరంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. యువకులు చదువుకున్న వయసులో ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వారు సూచించారు. ఎవరైనా బెల్టు షాపులో మందు బాటిల్ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్ట్ షాపుల్లో మందు బాటిల్ అమ్మకూడదని గ్రామస్తులు యాచారం పోలీసులకు సమాచారం అందించారు.

## కొమురంభీం ప్రాజెక్టు గేటు ఓపెన్ - ప్రజలు అప్రమత్తంగా ఉండండి!



**అసిఫాబాద్, నేటి ప్రభాతా సూర్య.జూలై 22:**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాల కారణంగా కొమురంభీం ప్రాజెక్టులోకి వరదనీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో మంగళవారం ఉదయం అధికారులు ప్రాజెక్టులోని ఒక గేటును ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రస్తుత పరిస్థితి:
నీటి మట్టం: 237.60 మీటర్లు (పూర్తి స్థాయి 243 మీటర్లు)
ఇన్‌ఫ్లో: 694 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో: 635 క్యూసెక్కులు
అధికారుల సూచన:ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టాలని సూచిస్తున్నారు.
నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు, మత్స్యకారులు, పర్యాటకులు జాగ్రత్తగా ఉండాలి. ప్రాజెక్టు అధికారుల పర్యవేక్షణలో నీటి విడుదల కొనసాగుతోంది.

## షాబాద్ మండల స్థాయిలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు

**ప్రధాన కార్యదర్శిగా దాదే హరీష్ ఎన్నిక**

**షాబాద్: నేటి ప్రభాత సూర్య జూలై 22**




భారతీయ జనతా పార్టీ షాబాద్ మండల కమిటీ ఎన్నికల్లో దాదే హరీష్ గారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు, పార్టీలో ఆయనకి ఉన్న సేవాభావం సుదీర్ఘ అనుభవం ఆధారంగా పార్టీ పెద్దలు ఏకగ్రీవంగా ఆయనను ఎంపిక చేశారు, పార్టీ అభివృద్ధికి కార్యకర్తల మద్దతుతో ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి బిజెపి సంకల్పాలను ప్రజల్లోకి తీసుకెల్లె విధంగా పనిచేస్తానని తెలియజేశారు, ఈ సందర్భంగా హరీష్ గారు" ప్రజల శ్రేయస్సు నా లక్ష్యం పార్టీ ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్తానని అన్నారు" నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభినందించారు, షాబాద్ మండలంలో బిజెపి బలోపేతానికి ఇది కీలకమైన ముందడుగుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ్ లక్ష్మి కొండంత అండ

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- లబ్దిదారులు 49 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ
- 94 లక్షలతో గ్రామ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ప్రతి పేదోడికి రేషన్ కార్డులు అందిస్తాం
- అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయరాదు







**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 22):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డల పెండ్లిలకు కొండంత అండగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం తహసిల్దార్ కార్యాలయం ముందు యాచారం తాసిల్దార్ అయ్యప్ప అధ్యక్షతనతో సభను ఏర్పాటు చేశారు. అనంతరం.. యాచారం మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులు 49 మందికి కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆడబిడ్డల పెండ్లిలు తల్లిదండ్రులకు భారం కావద్దని ఈ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతతో అమలు చేస్తుందన్నారు. అర్హులైన లబ్దిదారులందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని మహిళలకు తెలియజేశారు. ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. యాచారం మండలంలో సుమారు 6, వేల కొత్త రేషన్ కార్డులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో గత ప్రభుత్వం దొడ్డు బియ్యం అమలు చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదోడికి సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల ప్రభుత్వమని అన్నారు. గునుగల్, చింతుల్ల, మొండి గౌరెల్లి గ్రామాలలో 94 లక్షల నిధులతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని మండల అధికారులకు సూచించారు. అభివృద్ధిపై ఏ ఒక్కరూ అధికారులు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఈసీ శేఖర్ మామ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిలకంటి శేఖర్ రెడ్డి, కక్కునూరి అమృత సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, వరికుప్పల మల్లేష్, మాజీ సర్పంచులు దూసరి రమేష్, సురేందర్ రెడ్డి, గౌరారం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్, ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, లిక్కి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు కుమార్, గుర్రం రాజేందర్ రెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ వార్డు మెంబర్ ఎట్టి లక్ష్మయ్య, ఎంపీడీవో రాధా రాణి, ఎంపీ ఓ శ్రీలత, సూపరింటెంట్ శైలజ, డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్, ఆర్ ఐ లు రామకృష్ణ, మురళీకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 50% రిజర్వేషన్ల కోసం లక్ష సంతకాల సేకరణ ప్రారంభం

**మంచిర్యాల జిల్లా , జూలై 22 (ప్రభాతా సూర్య)**
బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాజీపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రారంభ సభ జరిగింది.ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలు మరియు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టంచేశారు. ఇప్పటి వరకూ 77 సంవత్సరాలలో రాజ్యాంగానికి అనేక సవరణలు జరిగినా, బీసీల కోసం మాత్రం ఒక్కసారి కూడా రాజ్యాంగాన్ని సవరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
గత 40 ఏళ్లుగా బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని ఉద్యమాలు కొనసాగుతున్నా, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాగా అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు కల్పించేందుకు ఐదు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసిన దానిని ఉదాహరణగా చూపించారు. సుప్రీం కోర్టు 50% రిజర్వేషన్లకు పైగా ఇవ్వకూడదన్న తీర్పును కేంద్ర ప్రభుత్వం అడ్డుగానే ఉపయోగిస్తోందని నేతలు అభిప్రాయపడ్డారు. బీసీలకు పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకూ సమాన ప్రాతినిధ్యం కోసం రాజ్యాంగ సవరణ అనివార్యమని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జెఎసి అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీమ్సేన్, షేక్‌సల్మాన్,నితీష్, లక్ష్మణ్‌తదితరులు పాల్గొన్నారు.




## సహారా డిపాజిట్ దారుల ఆందోళన

**మంచిర్యాల జిల్లా, జూలై 22 (నేటి ప్రభాతా సూర్య):**
మందమర్రి పట్టణంలోని సహారా ఇండియా కార్యాలయం ఎదుట మంగళవారం డిపాజిట్ దారులు ప్లే కార్డ్స్‌తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహారా పాలసీల మెచ్యూరిటీ కాలం ముగిసి ఏళ్లు గడుస్తున్నా తమకు డబ్బులు చెల్లించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులు వివరిస్తూసింగరేణి విశ్రాంత కార్మికులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అసంఘటిత రంగ కూలీలు తమ జీవిత పొదుపును కూతుర్ల పెళ్లిళ్లు, పిల్లల చదువులు, ఇళ్లు కట్టుకోవడానికి భద్రంగా ఉంచినట్లుగాసహారా ఇండియా లో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. పాలసీలు మెచ్యూరిటీ అయ్యినా తమ డబ్బులు తిరిగి లభించక, ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, ఇప్పుడు మాత్రం జీవించలేనంత ఆర్థిక ఒత్తిడిలో ఉన్నామని తెలిపారు."మా కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి. డబ్బులు రాకుండా పోతే, కొన్ని కుటుంబాలు ఆత్మహత్యల దాకా వెళ్తాయ" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులు డిమాండ్ చేస్తూ సహారా పాలసీలు పూర్తి అయినవారికి వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే శాంతియుత ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అలాగే, ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సహారా బాధితుల సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అలాగే దండు రాజమౌళి, జి. ప్రభాకర్, ఎం. కాంతయ్య, పి. చంద్రకాంత్, ఎస్. భీమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జులై 22)**
ఇబ్రహీంపట్నం మండలం తులేకాలన్ గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. అభివృద్ధిలో భాగంగా 40 లక్షల సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను ఆపడం లేదని గుర్తు చేశారు. అభివృద్ధిలో భాగంగా కోటి యాభై లక్షలను గ్రామానికి మంజూరు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శశాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాండు,, అంజయ్య, కృష్ణ మహేందర్ జంగయ్య శివ చింటూ రెడ్డి శివ సురవయ్య రాజు శంకర్ పాండు తేజ కిరణ్ విజయ్ రామ్ రెడ్డి వెంకటేష్ శ్రీనివాస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలిమినేడు విద్యార్థులకు ఊరట

**బస్సు మంజూరు చేసిన డిపో మేనేజర్‌కు వెంకట నరసప్పకు కృతజ్ఞతలు**



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జి (జూలై 22)**
ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ప్రత్యేక బస్సును నడుపుతున్న నేపథ్యంలో సోమవారం ఎలిమినేడు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మారోజు సుధాకర్, ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నర్సప్పకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌తో పాటు సీఐ రాజేశ్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, బజారు భిక్షపతి మాట్లాడుతూ.. "విద్యార్థుల సమస్యను వెంటనే అర్థం చేసుకొని అడిగిన వెంటనే బస్సు ప్రారంభించడం ప్రశంసనీయమైందని" తెలిపారు. "ఎలిమినేడు నుంచి మాధాపూర్ కేవలం రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడికీ బస్సు పొడిగించాలన్న తమ విజ్ఞప్తిని డిపో మేనేజర్ సానుకూలంగా స్వీకరించారని తెలిపారు. ఈ మేరకు డిపో మేనేజర్ వెంకట నర్సప్ప స్పందిస్తూ, రెండు రోజుల్లో మాధాపూర్ వరకు బస్సు సేవలు ప్రారంభిస్తామన్నారు. గ్రామీణ విద్యార్థుల బాగు కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు బాలశౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ విభాగాలు విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించడాన్ని గ్రామస్థులు ప్రశంసించారు.

## ఘనంగా జాతీయ పతాక దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, జూలై 22 (ప్రభాతా సూర్య ప్రతినిధి)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం జాతీయ పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి కాల్ టెక్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు దేశభక్తిని బోధించడంతో పాటు జాతీయ పతాక ప్రాముఖ్యతను తెలియజేసింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ జెడ్.సి సూరం లక్ష్మీనారాయణ విద్యార్థులకు జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య గారి జీవితం, పతాకంలోని రంగుల ప్రాముఖ్యత తదితర అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులు చేత పతాకాలతో బోనీ ర్యాలీ నిర్వహించగా, అందరికి చాక్లెట్లు, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి అంచపరమేశ్వర్, ఖజానాదారు లయన్ రాజేంద్రప్రసాద్, లయన్ తాటికొండ రమేష్, పాఠశాల కమిటీ సభ్యులు కాసర్ల తిరుపతి, ప్రిన్సిపాల్ శ్రీమతి ఇంగు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రైనేజ్ సమస్యను పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శి



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జులై 22)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గొడ కొండ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి జరుపుల పద్మనాయక్ పేర్కొన్నారు. మం గళవారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలో 13వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఆ వార్డు సభ్యులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొండుడంతో సమస్యను ఆ వార్డు సభ్యులు స్థానిక పంచాయతీ కార్య దర్శి దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ అధికారిని జరుపుల పద్మనాయక్ వెంటనే స్పందించి వార్డు సమస్యలపై తక్షణ పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఆవార్డు సభ్యులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను తాను అన్ని విధాలుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని. ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే ఆ సమస్యలు పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజా సమస్యలే మాకు ముఖ్యం వారికోసం నిరంతరం మేము ఎప్పుడు పని చేస్తామని పేర్కొన్నారు.

# మహిళా శక్తికి మద్దతుగా రూ.3.29 కోట్లు : ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**ఇందిర మహిళా శక్తి సభలో 3,418 చెక్కుల పంపిణీ**

**మహిళలే కోటీశ్వరులవ్వాలన్న మంత్రి ఆకాంక్ష**

**పథకాలతో అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**















**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ అల్వాల దర్శన్ గౌడ్ (జూలై 22):**

షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో మంగళవారం 'ఇందిర మహిళా శక్తి' కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వ హించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, మొత్తం రూ. 3.29 కోట్ల విలువైన చెక్కులను 3,418 మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మహిళలు తమ శక్తిని చాటుకొని వ్యాపార రంగంలో కోటీశ్వరులుగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగిం చుకొని కోటీశ్వరులుగా ఎదగాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలతో మార్పు తీసుకొచ్చినట్లే, ఇప్పుడు 'ఇందిర శక్తి' పథకం ద్వారా మరో సరికొత్త అధ్యాయాన్ని మొదలుపెడు తున్నాం," అని పేర్కొన్నారు. పల్లె నుంచి పారిశ్రామికవైపు మహి ళల దారి మహిళలకు గోదాములు, క్యాంటీన్లు, పెట్రోల్ బం కులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణతో పాటు తాజాగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా ఆదాయం పొందే అవకాశాలు కల్పి స్తున్నామని వివరించారు. ఒక్క మెగావాటుకు కోటి రూపాయల ఆదాయం వచ్చేలా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. తుఫా న్‌లా ముందుకు వస్తున్న మహిళా శక్తి అని అన్నారు. గత పది సంవత్సరాల ప్రభుత్వం పావల వడ్డీ ఇవ్వలేదని రుణాలు ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఏ మాటకు ఆ మాట చెప్పాలి.. తాగుబోతులు 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని దివాలా తీయించారని అన్నారు. బంగారు తెలంగాణ అంటూ.. బంగారు కాదు బాతు గుడ్డు అని ఎద్దేవా చేశారు. మహిళలకు అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మహిళలు వాస్తవాలను గ్రహించాలి మహిళలను కోటీ శ్వరులను చేస్తామని ఇది తథ్యం.. ఇదే సత్యం. సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఉచిత బస్సులు, ఉచిత కరెంటుతో పాటు, ప్రస్తుతం 'ఇందిర మహిళా శక్తి' పథకం మహిళలకు వరం లాంటిదని" పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఇంటా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్ల ప్రణా ళికలు, రైతు భరోసా వంటి హామీలను నెరవేరుస్తున్నదని, ప్రజ లకు మేలైన పాలన అందించడమే లక్ష్యమని తెలిపారు. మహి ళలు న మూ హాలు గా క లి సి అ భి వృద్ధి బా ట లో కి రా వా ల ని సూచించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వెయ్యి కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తున్నాం, కొంతమంది మహిళా గ్రూపులను విడగొట్టి వాడుకుంటున్నారని తెలిపారు. తయారుచేసే వస్తువులు బ్రాండింగ్ ఉండాలి అప్పుడే తయారుచేసిన వస్తువులకు డిమాండ్ పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం అందించే ఆరోగ్యం విద్య, వడ్డీ లేని రుణాల కు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దూదిమెట్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, శ్రీలత, మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య, జిల్లా కలెక్టర్ నారా యణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, శివశంకర్ గౌడ్, విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్, కృష్ణారెడ్డి, వై యాదయ్య యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, మసూద్ ఖాన్, ఇబ్రహీం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజు గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, మురళీమోహన్, శ్రీధర్ రెడ్డి, గూడ వీరేశం, జగదీశ్వరప్ప, ముబారక్, మహిళా సంఘాల నాయకురాళ్లు, గుండె రాణి, అరుంధతి, కేశంపేట్, చౌదరి గూడెం, కొందుర్గు, నందిగామ, కొత్తూరు, ఫరూక్ నగర్, షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షులు, మరియు ఎమ్మెస్ఓపీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత అచ్యుతానందన్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి



**సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు**

**ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై22)**

మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీపీఎం వ్యవస్థాపక సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీస్ అచ్యుతానందన్ చిత్రమటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లా డుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం అగ్రనేత అచ్యుతానందన్ మరణం ప్రజా ఉద్యమాలకు, సిపిఎం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు నడపడమే నిజమైన నివాళి అన్నారు. సిపిఎం పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వారిలో అచ్యూతానందన్ ఒకరిని గుర్తు చేశారు. దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో తనకంటూ ఒక ముద్ర వేసిన నేత అన్నారు. 17 ఏళ్ల ప్రాయం లోనే ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, కేరళలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన వున్నప్రా వాయిలార్ పోరా టంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కేరళలో పేద ప్రజలకు భూములు పంపిణీ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చారని అన్నారు. ఎమర్జెన్సీ కాలంలో తీవ్ర నిర్బం ధాన్ని ఎదుర్కొన్నారని కేరళలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి.జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్.నర సింహ, జై.ప్రభుదాసు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, సిపిఎం పార్టీ నాయకులు పోచమని కృష్ణ, యాదగిరి, రాఘవేందర్, దాసు, యాదయ్య, బాలరాజ్, మహేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని చింతపల్లి ఎక్స్ రోడ్ లో మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. వింజమూరు కృష్ణ మాదిగ, ఎర్ర జగన్ మాదిగ,సందే ఏసు మాదిగ, వీరితో పాటు ప్రజా గాయకుడు ఆర కంటి జగన్, కందుకూరి గిరి,ఆరె కంటి విజయకుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి-నేటి ప్రభాత సూర్య (జులై 22)**

# నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**వామపక్ష విద్యార్థిసంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ.**




**దేవరకొండ -నేటిప్రభాత సూర్య (జులై 22)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగా వెంకటేష్ లు మంగళవారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్‌లో వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జెల్లెల్ల ఇద్దిరాములు, నాయకులు పొట్ల రాకేష్, కొమ్ము భాను,నారిమల్ల స్టాలిన్,సాంబ,శివ తదితరులు పాల్గొన్నారు.

# సింబియాసిస్‌లో బిటెక్ చేసేందుకు స్థానికులకు గోల్డెన్ ఛాన్స్

**( నందిగామ నేటి ప్రబాత సూర్య జూలై 22)**



ఎంసెట్ క్వాలిఫై అయిన స్థానికులకు సింబియాసిస్ లో ఇంజనీరింగ్ చేసే వారికి సదావకాశం.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, ఇండస్ట్రియల్ అవసరాలకు అనుగుణంగా రూపొం దించిన పాఠ్య ప్రణాళికతో కొనసాగుతున్న సింబియాసిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకోవాలనుకునే వారికి సదవకాశమని ఆ సంస్థ యాజమాన్యం తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో సింబియాసిస్ యూనివర్సిటీలో బీటెక్ సిఎస్ ఈ, ఏఐఎంఎల్ కోర్సులలో సీట్లు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఇప్పుడు స్థానికులకు లోకల్ కోటా కింద అవకాశం ఉందన్నారు. ఎంసెట్ (టీఎస్ ఈఏపీ సెట్) అర్హత పొందిన విద్యార్థులు సింబియాసిస్ యూనివర్సిటీలోనీ కోర్సులలో చేరుటకు స్థానిక కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి క్యాపిటేషన్ ఫీజు లేకుండా విద్యార్థులకు షాద్‌నగర్, హైదరాబాద్ నుంచి ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. టీఎస్ ఎంసెట్ మొదటి విడత కౌన్సిలింగ్ పూర్తైన నేపథ్యంలో, ఉత్తమమైన విద్యా ప్రమాణాలతో ఉన్న సింబియాసిస్ సంస్థలో చేరేందుకు ఇది గొప్ప అవకాశం అన్నారు. సింబియాసిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ క్యాంపస్.మామిడిపల్లి గ్రామం సమీపంలో, నందిగామ మండలం, రంగారెడ్డి జిల్ల మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ చూడండి: సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు o91 83749 83818 o91 90325 48008, o91 76809 34525, 040%-27232706 / 707 / 708 / 709.

# వసతి గృహాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలి




**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య (జూలై 22)**

వసతి గృహాలలో త్రాగునీటి వసతి,నాణ్యమైన సరుకులను ఉండే విధంగా చూడడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, గురుకుల పాఠశాలల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వనమహోత్సవంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతీ గృహాలు, గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులు, సరైన త్రాగునీటి వసతిని, నాణ్యమైన సరుకులు అందుతున్నాయో లేదో తెలుసుకుని, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, అదే విధంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కిచెన్ ను వారానికి ఒకసారి శుభ్ర పరుచుకోవాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని బట్టి చెల్లించాల్సిన డబ్బులను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలన్నారు. ఎక్కడైనా ఇసుక సమస్య వస్తే ఆయా మండలాలలోని అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వన మహోత్సవంలో భాగంగా శాఖల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని అయన అన్నారు. పాఠశాలు, కళాశాలల్లో వంద శాతం. మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్ద మొత్తంలో ఈత మొక్కలను పెంచేందుకు సంబంధిత అధికారులుచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్ఓ సంగీత, పీడీ హౌసింగ్ హనుమంతు నాయక్, డీపీఓ సురేష్ మోహన్, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, డీఈఓ సుశీందర్రావు, బీసీ సంక్షేమ అధికారి కేశూరాం, ఎస్సీ సంక్షేమ అధికారి రామారావు, గిరిజన సంక్షేమ అధికారి రామావేశ్వరి. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు : డాక్టర్ పి.కావ్య మాధురి



**నేటి ప్రభాత సూర్య (జులై 22)**

చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆసుపత్రికి వచ్చిన చిన్నారుల ఆరోగ్యం పైన వారి తల్లిదండ్రులకు కొన్ని సలహాలు, సూచనలు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి ఇచ్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలు సుకోవడం అందరికీ అవసరమని ఆమెస్పష్టం చేశారు. వర్షం కారణంగా ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉం డకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వ్యాప్తి నివా రణకు ఇంట్లోని తలుపులు, కిటికీలు, దోమతెరలతో కప్పి వేయాలని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆమె తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో సెప్టిక్ ట్యాం కులు, ఇతర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సం తానోత్పత్తి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపించి నప్పుడు, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. బయటి వ్యక్తులతో కరచాలనం వీలు అయి నంత తగ్గించాలని, శానిటైజర్‌తో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ కావ్య మాధురి తెలియ జేశారుఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులేసు, ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య సూపర్ వైజర్స్ ప్రసాద్ భవాని, యం ఎల్ హెచ్ పి కీర్తి, ఏ ఎన్ యం శోభారాణి, ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు..

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం

## టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలనం

- సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ
- 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు
- డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి అమలయ్యే అవకాశం
- ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం

టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచి స్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్-1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి.



డబ్ల్యూటీసీ 2027-29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సం జోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇం గ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది.



## గణాంకాల్లో ముందున్న జడేజా, కేఎల్ రాహుల్

భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టులో కీలక ఆటగాళ్లుగా ఉన్న రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ ఒక ఆసక్తికరమైన గణాంకంలో ముందున్నారు. ప్రస్తుత భారత టెస్ట్ జట్టులోని ఆటగాళ్లలో ఇంగ్లాండ్‌పై అత్యధిక టెస్టు పరుగులు సాధించిన జాబితాలో ఈ ఇద్దరు టాప్-2లో నిలిచారు. ఇది వారిద్దరి నిలకడైన ప్రదర్శనకూ, ఇంగ్లాండ్ గడ్డపై వారి పోరాట పటిమకూ నిదర్శనం. భారత టెస్ట్ జట్టులో రవీంద్ర జడేజా కేవలం బౌలర్‌గా మాత్రమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ తన విలువను నిరూపించుకుంటున్నారు. ముఖ్యంగా గత కొన్ని సిరీస్‌లుగా అతను బ్యాటింగ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఇంగ్లాండ్‌పై జడేజా టెస్టుల్లో నిలకడగా పరుగులు సాధిస్తూ వస్తున్నాడు. దిగువ ఆర్డర్‌లో వచ్చి జట్టుకు ఎన్నో కీలకమైన పరుగులు అందించాడు. అతని బ్యాటింగ్ టెక్నిక్, ఒత్తిడిలో నిలబడే సామర్థ్యం ప్రశంసనీయం. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా జడేజా బ్యాట్‌తో చాలా కీలకమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో, భారతదేశం విజయం కోసం 193 పరుగులు ఛేదించాల్సి ఉండగా, 112 పరుగులకే 8 వికెట్లు కోల్పోయినప్పుడు, జడేజా ఒంటరి పోరాటం చేసి 61 పరుగులు (నాటౌట్) సాధించాడు. ఇది అతని పోరాట పటిమకు నిదర్శనం. ఇంగ్లాండ్ గడ్డపై 1000 టెస్ట్ పరుగులు పూర్తి చేయడానికి జడేజా కేవలం 58 పరుగుల దూరంలో ఉన్నాడు, తద్వారా సర్ గార్ఫీల్డ్ సోబర్స్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడుకేఎల్ రాహుల్ గత కొన్నేళ్లుగా భారత టెస్ట్ జట్టులో కీలకమైన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఓపెనర్‌గా, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా అతను తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇంగ్లాండ్‌పై రాహుల్ టెస్టుల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ గడ్డపై అతని బ్యాటింగ్ చాలా మెరుగుపడింది. బంతిని ఆలస్యంగా ఆడటం, సరైన షాట్ ఎంపిక చేసుకోవడం అతని బలాలు. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా రాహుల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు.

## భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది

### హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎప్పటిలాగే భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా టెస్ట్ మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే మాట్లాడటం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడే ఆటగాడిగా పేరున్న హ్యారీ బ్రూక్.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇండియా మమ్మల్ని చూసి భయపడుతుంది' అని అన్నాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ఈ వ్యాఖ్యలు భారత్ అభిమానుల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. ఈ విషయంపై హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. "ఇకపై మేము మంచి పిల్లల్లా మైదానంలో ప్రవర్తించం. క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని మేము ప్రయత్నించాం. కానీ భారత ఆటగాళ్లు మా జట్టు ఆటగాళ్లను టార్గెట్ చేసి దాడి చేశారు. దాన్ని మేము డ్రెస్సింగ్ రూమ్ నుంచి చూశాం. దీని తర్వాత మరుసటి రోజు మేము ఏమి చేయాలో నిర్ణయించుకున్నాం. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ వైపు దూసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. మా ప్రవర్తన కారణంగా భారత జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. అది తక్కువ స్కోరైనప్పటికీ, పిచ్ బ్యాటింగ్ చేయడానికి కష్టంగా ఉంది. దీని వల్ల భారత ఆటగాళ్లు నిలబడలేక తమ వికెట్లు కోల్పోయారు. దీని ద్వారా మేము గెలిచాం. ఈ సిరీస్‌లో మేము ఆడే అన్ని మ్యాచ్‌లు చివరి రోజు, చివరి గంట వరకు వెళ్తున్నాయి. చాలా మంది మమ్మల్ని ఈ సిరీస్ చాలా అద్భుతంగా ఉందని అభినందిస్తున్నారు." అని హ్యారీ బ్రూక్ పేర్కొన్నారు. "నాతో మాట్లాడిన చాలా మంది వారు చూసిన వాటిలో లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమైనది అని చెప్పారు. కాబట్టి మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం మేము చాలా ఎదురుచూస్తున్నాం. క్రికెట్‌లో ఎప్పుడూ మైదానంలో 11 మంది ఆటగాళ్లకు, ఇద్దరు ఆటగాళ్లకు మధ్యే పోరాటం. ఇలాగే క్రికెట్ పెరిగింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా మాకు చాలా పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి కారణం మమ్మల్ని చూసి వారు భయపడటమే. మేము చాలా పెద్ద లక్ష్యాన్ని చేరుకోగలమని వారు భావించారు. ఇది మాకు అనుకూలంగా మారింది. దీని ద్వారా మా ఆత్మవిశ్వాసం పెరిగింది" అని హ్యారీ బ్రూక్ చెప్పాడు.



## మూడో పేసర్‌గా అన్షుల్ కాంభోజ్!



భారత వర్ధమాన ఏస్ పేసర్ అన్షుల్ కాంభోజ్ లక్కు తలుపు తట్టినట్లుగానే ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్ తో ప్రారంభమయ్యే నాలుగో టెస్టులో తను టెస్టు అరంగేట్రం చేయడం ఖాయంగా కనపడుతోంది. ఆ మ్యాచ్ ఆడితే, టీమిండియా తరపున తన తొలి మ్యాచ్ కానుంది. సడెన్ గా ముగ్గురు పేసర్లు గాయపడటంతో అన్షుల్ కు టీమిండియాలోకి ఎంట్రీ సులభమైంది. తొలుత అర్షదీప్ సింగ్ నెట్ లో గాయపడటంతో నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఆకాశ్ దీప్ తొడ కండరాల గాయంతో అసౌకర్యంగా ఉండటంతో అతను మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు లో జరిగే నాలుగో టెస్టులో ఆడటం డౌట్ గా మారింది. మూడో టెస్టులో కీలక మూడు వికెట్లు పడగొట్టిన పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి.. గాయంతో మొత్తానికి సిరీస్ కు దూరం కావడం కూడా అన్షుల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసింది.



## పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయ నగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా



## సన్ ఆఫ్ సర్దార్ 2..ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామన్న సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను జూలై 25న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించి అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- ప్రకటించింది.



## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

### శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరిహర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.